

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

www.siddipetpower.com

SIDDIPET POWER TELUGU DAILY



సంపుటి: 02 | సంచిక: 275 | హైదరాబాద్ | బుధవారం | 21-01-2026 | పేజీలు: 08

# పురభేరీ

## మోగిన మున్సిపల్ నగారా

**తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల**

**నేటి నుంచి నుంచి ఈనెల 30 వరకు నామినేషన్లు**

**ఓటు హక్కు వినియోగించుకోనున్న 52.43లక్షల మంది**

**అందరూ ఓటు హక్కును వినియోగించుకోండి :రాణి కుముదిని**

**నగదు రవాణాపై కఠిన నియమాలు , పోలీసులు నిఘా**

**పోలింగ్ , లెక్కింపు , భద్రతా ఏర్పాట్ల పూర్తి షెడ్యూల్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్రంలోని 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించి ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ..మిగతా 3లో






## బొగ్గు స్కాంపై సమగ్ర విచారణకు

# ఆదేశించండి

**సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయాలి**

**విచారణ బాధ్యత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఇవ్వండి**

**గవర్నర్ కు బీఆర్ఎస్ నేతల వినతి**

**కోల్ మాఫీయాకు నాయకుడిగా సీఎం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** కాంగ్రెస్ పాలనలో జరిగిన బొగ్గు కుంభకోణం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరారు. విచారణ బాధ్యత సీబీఐకి ఇస్తారా..? లేదా సిట్టింగ్ జడ్జికి ఇస్తారా..? మీరే నిర్ణయం తీసుకోవాలన్నారు. సోలార్ పవర్‌లో కుంభకోణం, సింగరేణి ఓబి గనుల్లో కుంభకోణాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి అయినా విచారణ ఆదేశాలు జారీ చేయాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం మంగళవారం లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసింది. ఈ సందర్భంగా సింగరేణి టెండర్లలో ..మిగతా 3లో

## సింగరేణిలో అవినీతి ప్రతిపక్షం కట్టుకథ

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ప్రతిపక్ష నేతల ఆరోపణల్లో వాస్తవాలు లేవు**

**మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం**




## రేషన్ డీలర్లకు జీతాలివ్వాలి

**ప్రభుత్వం ఇస్తున్న కమిషన్లు పెంచాలి**

**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**






## నేటి నుంచే మహాజాతర

**మేడారానికి బయల్దేరిన పగిడిద్దరాజు, గోవిందరాజు**

**మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతరకు పోటెత్తుతున్న భక్తులు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** లక్షలాది మంది ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతరలో తొలి ఘట్టం బుధవారం ప్రారంభం కానుంది. మంగళవారం కొత్తగూడ మండలం పూనుగండ్ల గ్రామం నుంచి పగిడిద్దరాజును గిరిజన పూజారులు పాదయాత్రగా తీసుకువచ్చి ..మిగతా 0లో



## కవితతోనే కష్టం




**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్న బీఆర్ఎస్ కు ఇప్పుడు అసలు సిసలు భయం పట్టుకున్నది. ఓ వైపు రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో కొత్త మలుపు ..మిగతా 2లో

**ఫోన్ ట్యాపింగ్ లో బీఆర్ఎస్ అంతర్మథనం**

**కవితకు నోటీసులు ఇచ్చే ఛాన్స్**

**విచారణకు వెళ్తే గండమే**

**హరీష్, సంతోష్ పాత్ర వివరిస్తారని భయం**

**ఇప్పటికే ఈ కేసుపై బహిరంగ విమర్శలు**

**తన భర్త ఫోన్ ట్యాప్ చేశారన్న కవి**

## అది సీక్రెట్ మీటింగ్ కాదు

**మున్సిపల్ ఎన్నికలపై చర్చించాం**

**మంత్రుల భీటీపై శ్రీధర్ బాబు క్లారిటీ**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రుల భేటీపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. లోక్ భవన్ నుంచి అందరి ముందే ..మిగతా 2లో

## గుంపుమేస్త్రీకి ప్రధాన గూఢచారి సంతోష్ రావు

**ఆయనకు శిక్షపడుతుందనే నమ్మకం లేదు**

**పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పని చేయాలి**

**ఈ దుర్మార్గుడికి కేటీఆర్, హరీశ్ రావు వత్తాసు**

**గంజాయి, డ్రగ్స్ ముఠాలకు తగిన గుణపాఠం చెప్పాలి**

**సౌమ్య కుటుంబానికి జాగృతి అండ**

**జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొంటోన్న మాజీ ఎంపీ సంతోష్ రావు గుంపుమేస్త్రీకి ప్రధాన గూఢచారి అని జాగృతి అధ్యక్షురాలు ..మిగతా2లో

## ఓవైపు విచారణ.. మరో వైపు పురపోరు

**ఆత్మరక్షణలో బీఆర్ఎస్**

**మున్సిపల్ ఎన్నికల భారం లోకల్ లీడర్లపైనే..**

**సిట్ విచారణ తో పార్టీలో భయం**




## కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**నేడు పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి శంకుస్థాపన**




## కాంగ్రెస్ తోనే మా పోటీ

**బీఆర్ఎస్ ను గల్లంతు చేస్తాం**

**ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉండదు**

**నిజామాబాద్ ఎంపీ అర్వింద్**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి కాంగ్రెస్ తోనే ప్రధాన పోటీ ఉంటుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉంటుందని తాను అనుకోవడం లేదని వ్యాఖ్యానించారు. తాను, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిస్తే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. మంగళవారం ఎంపి రఘునందన్ రావుతో కలిసి ఆయన మీడియాతో ..మిగతా 2లో



## సింగరేణిలో అవినీతి ప్రతిపక్షం కట్టుకథ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రతిపక్ష నేతల ఆరోపణల్లో వాస్తవాలు లేవు
- మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం



**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

సింగరేణి బొగ్గు టెండర్ల విషయంలో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అవన్నీ ప్రధాన ప్రతిపక్షం అల్లుతున్న కట్టుకథలని పేర్కొన్నారు. ఈ నెల 26న రాత్రి తనతో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయిన విషయంపై అసత్య ప్రచారం జరుగుతోందన్నారు. పిచ్చోళ్ల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.ఖమ్మం పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తనతో మంత్రులు భేటీ కావడం సాధారణ విషయమేనని చెప్పారు. సమావేశం కాకూడదా? అని ప్రశ్నించారు. పాలనాపరమైన అంశాలపైనే అప్పుడప్పుడు అలా భేటీ అవుతుంటామని స్పష్టత ఇచ్చారు. మంత్రులు సీఎం లేదా డిప్యూటీ సీఎం వద్దకు వెళ్తుంటారన్నారు. సీఎం అందుబాటులో లేనందునే తనతో ఆయా విషయాలపై చర్చించేందుకు మంత్రులు వచ్చారని అన్నారు. తాను, సీఎం, మంత్రులు అంతా సమష్టిగా, ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తున్నామని వివరించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలే మున్సిపల్ ఎన్నికల్లో రిపీట్ అవుతాయని భట్టి అన్నారు. రాష్ట్రంలోని అన్ని పురపీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. తమపై ఎవరు ఎలాంటి దుష్ప్రచారం చేసినా.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. తెలంగాణను 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీగా నిలిపేందుకు ఎలా ముందుకు వెళ్లాలన్నదే తమ ఆలోచన అని, ఇతర ఆలోచనలు తమకు లేవని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ తోనే మా పోటీ


**మొదటిపేజీ తరువాయి**



మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామన్న ఆయన అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు వివరించారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏ పార్టీలో అయినా గ్రూపు రాజకీయాలు, విభేదాలు సర్వసాధారణం అని అర్వింత్ అన్నారు. బీఆర్ఎస్‌లో కుటుంబ గొడవ, కాంగ్రెస్‌లో మంత్రుల కొట్లాటలు కళ్ల ముందే కనబడుతున్నాయని చెప్పారు. ఎంపీ రఘునందర్ రావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కోసం ఇన్‌చార్జులను ఎప్పుడో రంగంలోకి దించామని అన్నారు. రెండు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. గెలుపు కోసం అందరం కలిసి పని చేస్తున్నామని వెల్లడించారు.

## నేటి నుంచే మహాజాతర

**మొదటిపేజీ తరువాయి**



బుధవారం ఉదయం మేడారానికి చేరుకున్నారు. అదేవిధంగా ఏటూనాగారం మండలం కొండాయి గ్రామం నుంచి గోవిందరాజులను కూడా పాదయాత్రగా తీసుకువస్తుండగా, వారు బుధవారం మేడారం చేరుకోనున్నారు. ఇద్దరు వనదేవతలు గద్దెలపై చేరుకున్న అనంతరం, తాడ్వాయి మండలం కన్నెపల్లి గ్రామం నుంచి సారలమ్మ దేవతను బుధవారం సాయంత్రం ఐదు గంటలకు జంపన్న వాగు మీదుగా గద్దెపైకి తీసుకువస్తారు. దీంతో తొలి ఘట్టానికి అంకురార్పణ జరుగనుంది.

**లక్షలాది మంది భక్తుల రాకతో కోలహలంగా మారిన మేడారం..**

అమ్మవార్లను మనసు నిండా దర్శించుకునేందుకు ఇప్పటికే లక్షలాది మంది భక్తులు మేడారానికి చేరుకుంటున్నారు. గద్దెల ప్రాంతానికి నాలుగు వైపులా దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర దట్టమైన అడవి ప్రాంతంలో భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి తాత్కాలిక డేరాలు వేసుకుని తిష్టవేశారు. మహాజాతర ఘట్టాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, ములుగు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేశాయి. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, రహదారుల మరమ్మతులు తదితర ఏర్పాట్లు చేపట్టారు.గద్దెల పునరుద్ధరణ పనులు పూర్తికాగా, ఆదివాసీ గిరిజన సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా ఏర్పాటు చేసిన కళారూపాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. మహాజాతర ప్రారంభంతో మేడారం ప్రాంతం భక్తుల కోలాహలంతో కిటకిటలాడుతోంది.

# కవితతోనే కష్టం

**మొదటిపేజీ తరువాయి**

తీసుకుంటోంది. ఇప్పటికే ఈ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జోగినపల్లి సంతోష్ రావులకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నోటీసులు జారీ చేసి.. విచారణకు పిలిచింది. విచారణకు కూడా హాజరయ్యారు. ప్రస్తుత పరిణామాల్లో కేసీఆర్ కూతురు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉన్న కల్వకుంట్ల కవితకు కూడా నోటీసులు ఇస్తారని తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో ఆమెకు సిట్ నోటీసులు అందే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఎందుకంటే ఇప్పటికే బీఆర్ఎస్ పై కవిత తిరుగుబాటు చేస్తోంది. కేసీఆర్ మినహా.. కీలక నేతలందరిపైనా విమర్శలు చేస్తోంది. అంతేకాదు.. గతంలో తన భర్త ఫోన్ కూడా ట్యాప్ చేశారంటూ ఆరోపణలు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో కవిత సిట్ విచారణకు హాజరైతే.. తమకు కొంత ఇబ్బందే అంటూ బీఆర్ఎస్ నేతల్లో భయం పట్టుకున్నట్లు చెబుతున్నారు.

**విచారణలో కవిత వైఖరి ఏంటి..?**

త్వరలోనే కవితకు సిట్ నోటీసులు వస్తాయని ప్రచారం. ఒకవేళ కవితకు నోటీసులు జారీ అయితే ఆమె సిట్ ఎదుట ఏ విధంగా స్పందిస్తారన్నది కీలకంగా మారింది. ముఖ్యంగా గతంలో ఆమె చేసిన వ్యాఖ్యలు, సొంత సోదరుడిపై చేసిన ఆరోపణలు ఇప్పుడు మళ్లీ చర్చకు వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి ఆమె వద్ద ఉన్న సమాచారం ఏమిటి? విచారణలో ఆమె ఎలాంటి విషయాలు వెల్లడిస్తారు? అన్న ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ అంశం బీఆర్ఎస్ పార్టీ అంతర్గత రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఇప్పుడు కవితకు నోటీసుల అంశం తెరపైకి రావడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కుతోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఈ కేసు ఎటువైపు దారి తీస్తుందన్నది, తెలంగాణ రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రభావం చూపే అంశంగా మారింది.

**ఇంకా ఎవరెవరు..?**

ఇప్పుడు బీఆర్ఎస్ కీలక నేతలైన హరీశ్‌రావు, కేటీఆర్ సహా ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన సంతోష్ ను విచారణకు పిలిచారు. దీంతో ఇంకా ఎవరెవరికి నోటీసులు ఇస్తారనే డౌట్స్ మొదలయ్యాయి. త్వరలో మాజీ సీఎం, గులాబీ బాస్ కేసీఆర్‌కు కూడా సిట్ నోటీసులు ఇవ్వబోతుందంటున్నారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్సీ కవితకు సిట్ నుంచి పిలుపు రానుందని..ఆమె వాంగ్మూలం రికార్డు చేస్తారని అంటున్నారు. ఆమె స్టేట్‌మెంట్ ఆధారంగా.. మిగతా అధికారులు ఇచ్చిన వివరాలను బేస్ చేసుకుని..కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చి సిట్ విచారించే అవకాశం ఉందంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామాను ఆమోదించాలని శాసనమండలి ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేసిన సందర్భంగా ఇంటల్లుడి ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేస్తారా?..కేటీఆర్ భార్య ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేస్తే ఆయన ఊరుకుండేవారా? అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయాలని కోరారు. సిట్ ముందు హాజరై వివరాలను అందజేస్తానని కూడా చెప్పారు. ఆమె ఈ కామెంట్లు చేసిన తర్వాతే ప్రభుత్వం సజ్జనార్ ఆధ్వర్యంలో పది మందితో సిట్‌ను ఏర్పాటు చేసింది. ఫోన్ ట్యాపింగ్‌పై కామెంట్లు చేసినందున తగిన ఆధారాలు ఇవ్వాల్సిందిగా ఆమెకు నోటీసులు జారీచేసి ఎంక్వైరీకి పిలిచే అవకాశముందన్న టాక్ వినిపిస్తోంది.




**సిట్‌పైనే బీఆర్ఎస్ అటాక్**

మరోవైపు బీఆర్ఎస్ సిట్‌పైనే అటాక్ చేసింది. రాజకీయ వికృత క్రీడ కోసం రేవంత్ వ్యవస్థను దిగజారుస్తున్నారని మండిపడుతున్నారు. సజ్జనార్‌ను సిట్ చీఫ్‌గా నియమించడంపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సజ్జనార్‌పై 7 కేసులు ఉన్నాయి. ఆయనకు, డీజీపీ శివధర్ రెడ్డికి ఈ కేసు విచారించే నైతిక హక్కు లేదన్నారు. లోతైన విచారణ జరిగితే సజ్జనార్‌పైనే జరగాలనే మాటను తెరపైకి తెచ్చారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో లేనిపోని లింకులు పెడుతున్నారని, లీడర్లకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని.. రేవంత్ రాజకీయ క్రీడలో పోలీసులు బలికావొద్దని హెచ్చరించారు. కుట్రపూరితంగా, ఉద్దేశపూర్వకంగా తమపై కేసులు పెట్టారని హరీశ్ అటాక్ స్టార్ట్ చేశారు. కావాలనే రిటైర్మెంట్‌కు దగ్గరగా ఉన్న అధికారులతో సిట్ వేసి తమ మీద ప్రయోగాలు చేస్తున్నారని ఫైరవుతున్నారు. అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తే, ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అధికారులెవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. చట్టాన్ని అతిక్రమించినా, న్యాయబద్ధంగా వ్యవహరించక పోయినా, తప్పుడు లీకులు ఇచ్చినా ఆ పోలీసులను వదిలిపెట్టే ముచ్చటే లేదని తేల్చి చెబుతున్నారు. అంతకు అంత అనుభవిస్తారు..జాగ్రత్తగా బిహేవ్ చేయాలని సూచించారు. రిటైర్ అయినా మిమ్మల్ని వదిలిపెట్టమని..ఎక్కడ దాక్కున్నా, సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొచ్చి విచారిస్తామని హెచ్చరించారు. అయితే సిట్‌పై బీఆర్ఎస్ విమర్శలకు దిగడం ఆసక్తికర చర్చకు దారితీసింది. సిట్ విచారణ తర్వాత లీకులు..మీడియాలో ఇష్టం వచ్చిన ప్రచారం జరగడంపై ఫైర్ అవుతున్నారు గులాబీ లీడర్లు. నెక్స్ట్ సిట్ నుంచి పిలుపు వచ్చేదెవరికి.? కవిత వాంగ్మూలం రికార్డు చేస్తారా లేదా.? అరెస్టుల పర్వం కూడా స్టార్ట్ కానుందా.? అనేది వేచి చూడాలి

## రేషన్ డీలర్లకు జీతాలివ్వాలి

- ప్రభుత్వం ఇస్తున్న కమిషన్లు పెంచాలి
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్




**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఇస్తున్న కమిషన్లు పెంచడంతో పాటు నెలసరి విధానంలో జీతాలు చెల్లించే వ్యవస్థను ప్రవేశపెట్టాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా హస్తినాపురం డివిజన్ పరిధిలోని కేకే గార్డెన్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఈటల మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 17,200 మంది రేషన్ డీలర్లు పనిచేస్తున్నారన్నారు. వీరందరూ తమ తమ పరిధిలో ఉన్న ప్రతి కుటుంబానికి సుపరిచితులన్నారు. దేశ జనాభాలో దాదాపు 85 శాతం కుటుంబాలతో రేషన్ డీలర్లకు నేరుగా సంబంధం ఉంటుందని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ ప్రభుత్వాలు రేషన్ డీలర్ల సంక్షేమంపై దృష్టి సారించడం లేదన్నారు. రేషన్ డీలర్లు చేస్తున్న డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారు ఇచ్చిన తొమ్మిది డిమాండ్లలో అన్నింటినీ ఒకేసారి నెరవేర్చడం సాధ్యం కాకపోయినా, కనీసం ఐదు నుంచి ఆరు డిమాండ్లను తప్పకుండా అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రతి కుటుంబంలో ఒక్క వ్యక్తికి ఐదు కిలోల బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కిలో మాత్రమే ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నైకోటి రాజు, జనరల్ సెక్రటరీ ఆవుల సంజీవ రెడ్డి, కోశాధికారి పారేపల్లి నాగరాజు, నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మల్లికార్జున్ గౌడ్, రాష్ట్ర నాయకులు నందయ్య, అమూర ఇంద్రసేన రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోకొండ వైకుంఠం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పుస్తె శ్రీకాంత్, మురళీ మోహన్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సామ రంగారెడ్డి, హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.



## గుంపుమేస్త్రికి ప్రధాన గూఢచారి సంతోష్ రావు

**మొదటిపేజీ తరువాయి**

కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సంతోష్ రావు ను సిట్ పిలవటం మంచిదే అన్న ఆమె కానీ ఆయనకు శిక్ష పడటం అనుమానమేనని అభిప్రాయపడ్డారు. తాను గతంలో చెప్పిన దయ్యాల్లో మొదటి దయ్యమే సంతోష్ రావు అని మండిపడ్డారు. ఇంతటి దుర్మార్గుడికి కేటీఆర్, హరీష్ రావు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదన్నారు. గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి... హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబ సభ్యులను కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు కేసీఆర్ దూరం కావటానికి కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. గద్దర్ లాంటి నాయకులు గంటలు గంటలు గేట్ బయట వేచి చూడటం, ఈటల లాంటి ముఖ్య నేతలు పార్టీ నుంచి బయటకు రావటానికి కూడా సంతోష్ రావే కారణమని చెప్పారు. కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో సగం ఇడ్లి తిన్నారా? పూర్తిగా ఇడ్లి తిన్నారా? అన్న సమాచారాన్ని కూడా గుంపు మేస్త్రీ సీఎం రేవంత్ రెడ్డికి చేరవేసేది ఆయనే అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ రెడ్డి కాపాడుకునే పరిస్థితి ఉందన్నారు. నిజంగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతే కచ్చితంగా సంతోష్ రావు అనే దుర్మార్గుడికి శిక్ష పడుతుందన్నారు. పోలీసులు కూడా రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా తమ పని తాము చేయాలని విజ్ఞప్తి చేశారు. కనీసం ఈ కేసుతోనైనా ఉద్యమకారులను కేసీఆర్ కు దూరం చేసిన పాపం ఈ దుర్మార్గుడికి తగులుతుందన్నారు.

తాము అధికారంలో వస్తే... రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి లేకుండా చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు... గద్దెనెక్కిన తర్వాత ముఖం చాటేశారన్నారు. దురదుష్టమేమిటంటే గ్రామాల్లో కూడా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ గా దొరికే పరిస్థితి వచ్చిందన్నారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాన్ని పరామర్శించినట్లు చెప్పారు. ఆమె పరిస్థితి కొంచెం విషమంగా ఉన్నప్పటికీ కాస్త ఇంప్రూమెంట్ ఉందన్నారు. సౌమ్య కుటుంబానికి జాగృతి తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్ ను చంపే ధైర్యం గంజాయి బ్యాచ్ చేసిందంటే ప్రభుత్వం అంటే వారికి ఏ మాత్రం భయం లేదని స్పష్టమవుతోందన్నారు. స్కూల్ లోకి కూడా గంజాయి, డ్రగ్స్ తీసుకొచ్చి పిల్లలను పాడు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆడవాళ్లే బాధితులుగా మారే పరిస్థితి ఉంఃదన్నారు. హహింస ఘటనలు జరగటానికి డ్రగ్స్, గంజాయి కారణమవుతోందని చెప్పారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మత్తు వదిలి డ్రగ్స్, గంజాయి మాఫియా పై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. అలాగే ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలన్నారు. శిక్షణలో గన్ ఫైరింగ్ లో ప్రతిభకనబర్చినా ప్రభుత్వం మాత్రం వారికి ఆయుధాలు ఇవ్వడం లేదన్నారు. వారి వద్ద వెపన్స్ ఉంటే గంజాయి, డ్రగ్స మాఫియాకు కాస్త భయం ఉంటుందన్నారు. డ్రగ్స్, గంజాయి మహమ్మరిని తరిమికొట్టేందుకు జాగృతి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి ముఠాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



## అది సీక్రెట్ మీటింగ్ కాదు

**మొదటిపేజీ తరువాయి**

తామంతా ఒకే కారులో వెళ్లామని, అలా బహిరంగంగా వెళ్లినప్పుడు అది రహస్య భేటీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల భేటీకి రాజకీయ రంగులు పులుముతూ విష ప్రచారం చేయడం సరికాదని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పార్టీ వ్యూహాలపై చర్చించడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత అని, దీనిపై చర్చించుకోవడాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే ప్రభుత్వం పై అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సమన్వయం కోసమే**

పాలనలో సమన్వయం కోసమే తాము సమావేశమయ్యామని, క్యాబినెట్ అనేది ఒక యూనిట్ లాంటిదని మంత్రి వివరించారు. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చూడటం సీనియర్ మంత్రులుగా తమ బాధ్యత అని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క నివాసంలో జరిగిన చర్చలన్నీ కేవలం ప్రభుత్వం మరియు పార్టీ సమష్టి బాధ్యతలో భాగమేనని, ఇందులో దాపరికాలు ఏమీ లేవని ఆయన తేల్చి చెప్పారు. నిర్మాణాత్మకమైన విమర్శలను తాము ఎప్పుడూ స్వాగతిస్తామని, అయితే కేవలం ఊహాజనిత కథనాలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని శ్రీధర్ బాబు హెచ్చరించారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అడ్డుకోకుండా, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

**అసలేం జరిగిందంటే ?**

హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సోమవారం రాత్రి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం దేశంలో లేని సమయంలో నలుగురు మంత్రులు సమావేశం కావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. లోక్‌భవన్‌లో గవర్నర్ నిర్వహించిన 'ఎట్ హోం' కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రులు అక్కడ నుండి నేరుగా ప్రజాభవన్‌కు వెళ్లారు. సీఎం రేవంత్ అమెరికాలో లీడర్ షిప్ కోర్సు చేసేందుకు వెళ్లిన సమయంలో మంత్రులు భేటీ కావడంతో ఏదో జరుగుతోందని ప్రచారం ప్రారంభమయింది. దీనిపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కూడా స్పందించారు. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో నలుగురు మంత్రులు సమావేశం కావడంలో ఆశ్చర్యం లేదన్నారు. సీఎం అందుబాటులో లేనప్పుడు పాలనాపరమైన అంశాలపై మంత్రులు చర్చించుకోవడంలో తప్పులేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం సజావుగా సాగడానికి మంత్రుల మధ్య సమన్వయం అవసరం. అందులో భాగంగానే భట్టితో ముగ్గురు మంత్రులు భేటీ అయ్యారని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై భేటీలో పాల్గొన్న శ్రీధర్ బాబు క్లారిటీ ఇవ్వడంతో ఈ ప్రచారానికి తెరపడినట్లయింది.



## కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- **రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**
- **నేడు పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి శంకుస్థాపన**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** రాష్ట్రంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతోనే రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. గత పాలకుల స్వార్థపూరిత నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఈ వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని చెప్పారు. ఆయా నిర్మాణాలతో పాటు ఐదేళ్ల నిర్వహణా బాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్న ఆయన.. ఈ ఏడాది జూన్ 2 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువుశంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని వివరించారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.



## ఓవైపు విచారణ.. మరో వైపు పురపోరు

- **ఆత్మరక్షణలో బీఆర్ఎస్**
- **మున్సిపల్ ఎన్నికల భారం లోకల్ లీడర్లపైనే..**
- **సిట్ విచారణ తో పార్టీలో భయం**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):** రాష్ట్రంలో మున్సిపాలిటీ, కార్పొరేషన్లకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఎన్నిక సంగతి ఎలా ఉన్నా.. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాజకీయ ఆత్మరక్షణలో పడినట్లు చర్చ జరుగుతోంది. పార్టీ అగ్రనేతలు ఫోన్ ట్యాపింగ్ కేసులు, సిట్ విచారణలతో సతమతమవుతున్నారు. హరీష్ రావు, కేటీఆర్, సంతోష్ విచారణను ఎదుర్కొన్నారు. ఇటు నేడో, రేపో కల్వకుంట్ల కుటుంబం నుంచి కవిత కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ముగ్గురు విచారణకు వెళ్లినా ఏం చెప్పారనేది పక్కనపెడితే.. కవిత మాత్రం కీలక విషయాలు సిట్ ముందుకు తీసుకువచ్చే ప్రమాదం ఉంది. ఆ తర్వాత కేసీఆర్ కు నోటీసులు ఇస్తారని టాక్. ఇలాంటి అనిశ్చితి వల్ల క్షేత్రస్థాయి కార్యకర్తల్లో కూడా కొంత అయోమయం నెలకొంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆశాజనకంగా లేకపోతే బీఆర్ఎస్ ఇక ముందు భారీ నష్టాన్నే చూడాల్సి వస్తోంది. ఈ పరిణామాల్లోనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రణాళికాబద్ధంగా ఉండగా.. బీఆర్ఎస్ కిందిస్థాయి నేతలకే బాధ్యతలిచ్చింది. దీంతో బీఆర్ఎస్ ఫలితాలపై పెద్దగా ఆశలు పెట్టుకోలేదన్న వాదన వినిపిస్తోంది.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రావడంతో.. రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రధాన పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉండగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తోంది.

**రేవంత్ మార్క్ ప్లానింగ్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో లీడర్‌షిప్ ప్రోగ్రామ్ కోసం వెళ్లే ముందే ఆయన పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. మంత్రులను పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఇంచార్జులుగా నియమించి, అభ్యర్థుల ఎంపికపై సర్వే నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జనవరి 31న ఆయన పర్యటన ముగించుకుని తిరిగి రాగానే, పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రచార బరిలోకి దిగేలా కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో ఉంది.

**ఆత్మరక్షణలో బీఆర్ఎస్.. అగ్రనాయకత్వం ఉక్కిరిబిక్కిరి**

మరోవైపు, బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం క్లూలెస్ స్థితిలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ అగ్రనేతలు ఫోన్ ట్యాపింగ్ వంటి వరుస కేసులు , సిట్ విచారణలతో సతమతమవుతున్నారు. హరీష్ రావు వంటి కీలక నేతలు విచారణలకు హాజరవుతుండటంతో, ఎన్నికల వ్యూహరచనపై దృష్టి సారించే సమయం వారికి దొరకడం లేదు. ఈ అనిశ్చితి వల్ల క్షేత్రస్థాయి కార్యకర్తల్లో కూడా కొంత అయోమయం నెలకొంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఆశాజనకంగా లేకపోతే, దాని బాధ్యతను అగ్రనేతలు మోయాల్సి వస్తుందని బీఆర్ఎస్ భావిస్తోంది. అందుకే ఈసారి బాధ్యతలను కేవలం స్థానిక ఇంచార్జులకే పరిమితం చేసినట్లు తెలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే మున్సిపాలిటీల వారీగా ఇంచార్జులను నియమిస్తామని ప్రకటించారు. ఫలితాలు తారుమారైతే అది నాయకత్వ వైఫల్యంగా ముద్ర పడకుండా ఉండేందుకే ఈ సేఫ్ గేమ్ ఆడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.




**ప్రజా క్షేత్రంలో సవాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం తన ఆరు గ్యారెంటీల అమలును అస్త్రంగా చేసుకుని ముందుకు వెళ్తుంటే, బీఆర్ఎస్ మాత్రం ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని చూస్తోంది. అయితే, నాయకత్వ స్థాయిలో ఉన్న అడ్డంకులు, విచారణల హోరు మధ్య బీఆర్ఎస్ ఎంత వరకు పుంజుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ మున్సిపల్ ఎన్నికలు అటు రేవంత్ రెడ్డి పాలనకు రెఫరెండంగా, ఇటు బీఆర్ఎస్ పార్టీకు పరీక్షగా మారనున్నాయి. ఈ ఎన్నికల్లో పట్టు కోల్పోతే కింది స్థాయిలో పార్టీపై ప్రభావం పడుతుందని రెండు పార్టీలు భావిస్తున్నాయి.

## బొగ్గు స్కాంపై సమగ్ర విచారణకు ఆదేశించండి



**మొదటిపేజీ తరువాయి**

బొగ్గు, డిజీల్ స్కామ్ జరిగిందని ఫిర్యాదు చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించిన వివరాలను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం లోక్ భవన్ బయట కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫుట్ బాల్ మ్యాచ్ కోసం రూ. 10 కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇప్పటికే ప్రజలతో ఆడుకుంటున్న సీఎం.. సింగరేణి సంస్థతో కూడా ఫుట్ బాల్ ఆడుతున్నారని ఆరోపించారు. సీఎం అంటే కోల్ మాఫియాకు నాయకుడిగా భావించే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ఆధారాలతో సహా బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైందని చెప్పారు. ఈ కుంభకోణంపై తాము లేవనెత్తిన ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఒక్క సమాధానం రాలేదని మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ మ్యాచులు ఆడుతూ, విదేశాల్లో తిరుగుతూ పాఠాలు నేర్చుకుంటున్నా అని పోజులు కొడుతున్నాడని ఆరోపించారు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారని విమర్శించారు. తమ పాలనలో బొగ్గు టెండర్లన్నీ పారదర్శకంగా నిర్వహించామన్నారు. నైనీలో కూడా గతంలో 2021లో, 2022లో రెండు సార్లు తమ ప్రభుత్వం ఉన్నప్పుడు టెండర్లు పిలిచామనీ కానీ ఆ రోజు ఈ సైట్ విజిట్ సర్టిఫికేట్ అనే నిబంధన లేదని గుర్తు చేశారు. నాడు తమ ప్రభుత్వంలో అవసరం లేని నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు అవసరమైందని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన సోలార్ పవర్ స్కామ్ గురించి కూడా ఇటీవల తాము బయట పెట్టామన్నారు. దేశంలో ఎక్కడైనా మెగావాట్‌కు రూ. రెండున్నర నుంచి రూ. 3 కోట్ల ఖర్చుతో సోలార్ నిర్మాణం జరుగుతుందన్నారు. కానీ తెలంగాణలో మాత్రం సింగరేణి పిలిచిన సోలార్ టెండర్లలో మాత్రం రూ. ఏడు కోట్లు అన్నారు. దేశం మొత్తంలో రూ. 3 కోట్లలోపు పని ఒక్క తెలంగాణలో మాత్రం రూ. 7 కోట్లు ఎందుకు అవుతున్నదని నిలదీశారు. టెండర్లలో లేని షరతు మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేషన్' అనే విధానం ఎందుకు పెట్టారు? ఎవరికి లాభం చేయడానికి పెట్టారో సమాధానం చెప్పాలన్నారు. నిబంధన అప్పటి నుంచి తొమ్మిది నెలల్లో ఎన్ని సంస్థలు ఇప్పటి వరకు ఎంతమంది కాంట్రాక్టర్లు సైట్ సందర్శించారు? మీకు ఎన్ని ఈమెయిల్స్ వచ్చాయి? ఎన్ని లేఖలు వచ్చాయి? ఎన్ని సర్టిఫికేట్లు సింగరేణి సంస్థ జారీ చేసింది? అని ప్రశ్నించారు. వీటిపై శ్వేత పత్రం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సైట్ విజిట్ లో కొంతమందినే ఎందుకు ఎంపిక చేశారో చెప్పాలని కోరారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారని దుయ్యబట్టారు.



## పురభేరీ

**మొదటిపేజీ తరువాయి**

ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే దఫాలో ఒకే రోజున ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నామని చెప్పారు. ఫిబ్రవరి 11న ఒకే విడతలో పోలింగ్ నిర్వహించి, 13వ తేదీన ఫలితాలు వెలువడుతాయని ఆమె పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 28 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన గడువు ముగుస్తుందని తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ కల్లా మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు తెలిపారు,. ఈ ఎన్నికలో మొత్తం 52.43లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. రీ పోలింగ్ ఎక్కడైనా అవసరం ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహించి మిగతా అన్ని స్థానాలతోపాటే ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో తక్షణమే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లు, మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్ పర్సన్ల ఎన్నిక ఉంటుందని తెలిపారు. కాగా నోటిఫికేషన్ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) తక్షణం అమల్లోకి వచ్చింది. రంజాన్, శివ రాత్రి పండుగలను దృష్టిలో ఉంచుకుని ఈలోపే ఎన్నికలు ముగించాలని ప్రభుత్వం భావించింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన చోట్ల ఈ ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్ వేయనున్న అభ్యర్థులు నామినేషన్ వేసే లోపు ఆస్తి పన్ను, నల్లా బిల్లు బకాయిలు లేకుండా చూసుకోవాలి. ఫిబ్రవరి 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఇచ్చారు. నామినేషన్ల ప్రారంభం నుంచే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చు. పోలింగ్ జరిగిన తర్వాత ఎక్కడైనా హింసాత్మకం, అనుకోని సంఘటనలు జరిగితే రీపోలింగ్ చేసేందుకు ఫిబ్రవరి 12న రీపోలింగ్‌కు అవకాశం ఇచ్చారు. పోలింగ్ అనంతరం ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక చేయనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్లలో ఫిబ్రవరి 16వ తేదీన కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరుగుతుంది.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం హీటెక్కింది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అన్ని రాజకీయ పార్టీలు గెలుపు కోసం సర్వశక్తులొడ్డుతున్నాయి.

**నామినేషన్ల స్వీకరణ:**


నేటి నుంచి ఈనెల 30 వరకు (సాయంత్రం 5:00 గంటల వరకు)
నామినేషన్ల పరిశీలన : జనవరి 31
నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 గంటల వరకు.
పోలింగ్ తేదీ: ఫిబ్రవరి 11, 2026 (ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 వరకు).
రీపోలింగ్ (అవసరమైతే): ఫిబ్రవరి 12, 2026.
ఓట్ల లెక్కింపు , ఫలితాలు: ఫిబ్రవరి 13, 2026.

**అమల్లోకి ఎన్నికల కోడ్**

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తక్షణమే రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. అక్రమాలను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు రంగంలోకి దిగాయని ఏడీజీ మహేష్ భగవత్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగదు రవాణాపై పోలీసులు కఠిన నిబంధనలు విధించారు.. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వ్యక్తులు గరిష్ఠంగా రూ. 50వేల వరకు మాత్రమే నగదును వెంట తీసుకెళ్లాలి. అంతకంటే ఎక్కువ నగదు ఉంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలి, లేని పక్షంలో ఆ నగదును సీజ్ చేస్తారు. పోలీసులు నగదు లేదా ఇతర వస్తువులను సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా రిసీట్ ఇస్తారు. దానిపైనే అప్పీల్ చేసుకునే వివరాలు కూడా ఉంటాయి.

**భద్రతా ఏర్పాట్లు , నిఘా**

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ పోలీసులతో పాటు ఫారెస్ట్ , ఎక్సైజ్ శాఖల నుంచి సుమారు 2,000 మంది అదనపు సిబ్బందిని వినియోగిస్తున్నారు. పారదర్శకత కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100% వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. హైపర్ సెన్సిటివ్ , క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో నిఘా ఉంచుతారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఓటర్లందరూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ , పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశాయి.




## జిహెచ్ఎంసీ నిర్మించిన నాలానే శాపం...స్కూల్ పిల్లలకే శిక్ష!

**కుత్బుల్లాపూర్,జనవరి 27. (సిద్దిపేట పవర్):** సూరారం జిహెచ్ఎంసీ నిర్మించిన ఓపెన్ నాలామూసివేతతోప్రజలకుతీవ్రఇబ్బందులు గత ఏడాది జిహెచ్ఎంసీ ద్వారా నిర్మించబడిన ఓపెన్ నాలా ద్వారా వర్షపు నీరు, డ్రైనేజీ నీరు సక్రమంగా వెళ్లేది. అయితే స్థానికంగా ఉన్న కొందరు ఇండ్ల యజమానులు ఆ ఓపెన్ నాలాపై అక్రమంగా కప్పులు వేసి మూసివేయడంతో ప్రస్తుతం వర్షపు నీరు రోడ్డుపై వరదలా ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతూ, పాదచారులు, స్థానిక ప్రజలు, ముఖ్యంగా స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు పిల్లలపై పడడంతో వారి యూనిఫార్మ్‌లు కూడా పాడైన సందర్భాలు ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసీ అధికారులు స్పందించి, అక్రమంగా వేసిన కప్పులను తొలగించి, వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు తిరిగి ఓపెన్ నాలా ద్వారా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై సామాజిక, పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ తో పాటు స్థానిక ప్రజలు జిహెచ్ఎంసీని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.











## అంబేడ్కర్ ఆశయాల కోసం కృషిచేస్తాం

- **పెళ్ళిరోజు సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాల బహుకరణ**

**చేర్యాల, జనవరి 27 (సిద్దిపేట పవర్)**

తమ పెల్లిరోజును తమకే కాదు సమాజానికి కూడా గుర్తిండిపోవాలి అనే ఒక సదుద్దేశం తో గణతంత్ర దినోత్సవం రోజునే పెల్లి చేసుకున్న ఈ ఆదర్శ దంపతులు ఆ రోజును పురస్కరించుకొని డా.బి.ఆర్. అంబేడ్కర్ చిత్రపటాలను బహుకరించారు..వివరాల్లోకి వెళితే చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి ముచ్చాల శ్రీనివాస్ దంపతులు తమ పెళ్ళిరోజు సందర్భంగా గ్రామంలోని గ్రామ పంచాయతీ భవనానికి, అన్నీ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు అంబేడ్కర్ చిత్రపటాన్ని అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజునే మా పెళ్లి రోజు జరగడం మా అదృష్టం అని, అందుకే ఆ మహనీయుని చిత్రపటాలను అందించామని, భవిష్యత్తులో కూడా ఆయన ఆశయాల కోసం కృషి చేస్తాము అని ముచ్చాల శ్రీనివాస్ దంపతులు తెలిపారు..

## బుడగ జంగాల కాలనీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక బుడగ జంగాల కాలనీ లో 77వ గణతంత్ర దినోత్సవం కాలనీ వాసులు నాయకలతో కలసి జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయులు రచించిన రాజ్యాంగం, రాజ్యాంగం ద్వారా అందరూ సమానమే స్వచ్ఛ సమానత్వం లౌకిక తత్త్వం భారత దేశం లోని పౌరులందరూ సామానులే అనేవింధంగా రూపాల్పన చేశారాని పేర్కొన్నారు. అదేవిధంగా కుల విబేధాలు లేకుండా స్వచ్ఛా సౌభ్రౌతత్వం స్వచ్ఛ హక్కు కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డు నెంబర్లు ఆంజనేయులు మధుసూదన్ రెడ్డి దప్పు సాయి కుమార్ బచ్చలి భాస్కర్ నాయకులు సయ్యద్ ఇక్బాల్ అమర రాములు ఇమ్మడి జహంగీర్ కొంపల్లి శ్రీనివాస్ రాఘవులు పనుగట్ల వంశీ శ్రీనివాస్ బుడగ జంగాల అధ్యక్షులు నూనె రామ్మూర్తి కడమంచి కనకయ్య పర్వతం శ్రీను కడమంచి ఉప్పలయ్య నూనె ముకుందం మహేందర్ యాదగిరి చిన్న యాదగిరి వానరసి రాజలింగం నూనె పెంటయ్య కడమంచి కిష్టయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## చేర్యాల పీఠాన్ని చేజిక్కించుకునేదెవరు..?

- **చేర్యాల లో వేడెక్కిన రాజాకీయ పరిణామాలు**

**చేర్యాల, జనవరి 27 (సిద్దిపేట పవర్)**

రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం చేర్యాల లో పోటీదారులు గెలుపుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు..అటు మున్సిపల్ అధికారులు రేపటి నుండే నామినేషన్ లు ప్రారంభం కావున ఏర్పాట్లు చేసారు..ముందు సారి మున్సిపల్ చైర్మన్ పదవిని బి.ఆర్.ఎస్ పార్టీ కైవసం చేసుకోగా, మరి ఈ సారి మళ్ళీ అదే పార్టీ చేసుకుంటదా?? లేక అధికార పార్టీ అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చైర్మన్ పీఠాన్ని చేజిక్కించుకుంటదా వేచి చూడాలి..ఇప్పటి వరకు అయితే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేర్యాల పట్టణంలో ని కొన్ని వార్డులకు అభ్యర్థులను ప్రకటించారు.. 1వ వార్డు: ఆవుషర్ల నాగమణి కిష్టయ్య, 4వ వార్డు: నిమ్మ సుప్రజ రాజీవ్ రెడ్డి, 6వ వార్డు: ముస్త్యాల అరుణ బాల నర్సయ్య, 8వ వార్డు: భువనాద్రి సురేష్, 9వ వార్డు: వీరబత్తిని సదానందం, 10వ వార్డు: మేడిశెట్టి ఉమ శ్రీధర్..







## క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని పెంపోందిస్తాయి

- **స్పాన్సర్ ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్**
- **ముఖ్యతిధిగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుంకుంటా అంక్షా రెడ్డి**
- **యూట్యూబర్ ఉప్పల్ బాలు**


**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని పెంపోండిస్తాయనీ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకుంటా అంక్షా రెడ్డి, యూట్యూబర్ ఉప్పల్ బాలు ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్ అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలోని ఇమ్మడి శివ లక్ష్మి జహంగీర్ ఆధ్వర్యంలో ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులుగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుంకుంటా అంక్షా రెడ్డి యూట్యూబర్ ఉప్పల్ బాలు హాజరై విన్నర్ ఆఫ్ కెసిఆర్ సేనా టిమ్, రన్నర్ ఆఫ్ సుల్తాన్ వారియస్ కీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలు మనసాసిక ఉల్లాసాన్ని పెంపోందిస్తాయని శరీరకు దృఢత్వాన్ని ఆరోగ్యానికి దోహదపడుతాయని గ్రామీణ ప్రాంత యువత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా క్రీడాల్లో నైపుణ్యం కనబర్చి గ్రామ యువత మండల స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి ఎదగాలని కృషి ఉంటే మనుషులు బుుషులవుతారనీ అన్న పెద్దల మాటలను ఆచరణలో కొనసాగించాలని గ్రామమే కాకుండా తల్లి దండ్రులకు మంచి పేరు ప్రాఖ్యతలు తీసుకురావలని అన్నారు.అదేవిధంగా రన్నర్ ఆఫ్ కెసిఆర్ సేనా టిమ్ కీ రూ.5,000 వేలు, విన్నర్ ఆఫ్ సుల్తాన్ టీమ్ కీ రూ. 3,000వేలు అందజేశారు. అలాగే యువత ఎదగాలంటే గ్రామంలో పార్టీలకు అతితంగా యువతకు అందరూ సహకరించగలరని కోరారు. యువత విజ్ఞప్తి మేరకు గ్రౌండ్ అభివృద్ధి పర్చే విధంగా కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ వార్డు నెంబర్లు తాటిపాముల ఆంజనేయులు బత్తిని శ్రీనివాస్ కొత్త మధుసూదన్ రెడ్డి దండే వెంకటేష్ దప్పు సంధ్య సాయి బచ్చలి భాస్కర్ మాజీ సర్పంచ్లు కొంపల్లి కర్ణాకర్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి బీ ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు పనుగట్ల సాగర్ మునీర్ దయాకర్ రెడ్డి గుబ్బ శ్రీనివాస్ రావు కొత్త శ్రీనివాస్ రెడ్డి అమర రాము పనుగట్ల వంశీ యువకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీలో ఫిబ్రవరి 1,2 తేదీల్లో ఉచిత సీపీఆర్ శిక్షణ

**సికింద్రాబాద్, జనవరి 27 (సిద్దిపేట పవర్):**

గుండెపోటు వచ్చిన వ్యక్తికి వెంటనే సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని గాంధీ మెడికల్ కాలేజ్ ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.ఆర్. లింగమూర్తి తెలిపారు.మంగళవారం జీఎంసీ ఆలుమ్ని ఎడ్యుకేషన్ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆలుమ్ని డైరెక్టర్ డాక్టర్ పి. మహేశ్వర్ రెడ్డి, అమెరికా నుంచి వచ్చిన డాక్టర్ ఎస్. రవీందర్, జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్. నర్సింహమూర్తి, శ్రీధర్, డెన్నిస్ లు పాల్గొన్నారు.గాంధీ మెడికల్ కాలేజ్ ఆలుమ్ని అసోసియేషన్, జీఎంసీ గ్లోబల్ అలయన్స్, జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1, 2 తేదీల్లో ఆలుమ్ని ఎడ్యుకేషన్ సెంటర్‌లో కమ్యూనిటీ సీపీఆర్‌పై రెండు రోజుల ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. గత 26 ఏళ్లుగా వేలాది మందికి ఉచితంగా సీపీఆర్ శిక్షణ అందించినట్లు వెల్లడించారు.ఈ శిబిరంలో 5,000 మందికి బొమ్మల సహాయంతో ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల నగర పౌరులు ఎవరైనా పాల్గొని ఉచితంగా శిక్షణ పొందవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.



## సంచర జాతుల వారికి ఆహారం పంపిణీ

**సికింద్రాబాద్, జనవరి 27 ( సిద్దిపేట పవర్ ):**

77వ గణతంత్ర దినోత్సవాన్ని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్‌కు నివాళులు అర్పించారు. నగరంలో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న సంచార జాతుల కుటుంబాలను గుర్తించి వారికి ఆహారం అందించారు.దేశాభివృద్ధికి విద్యే ప్రధాన పునాది అన్న ఉద్దేశంతో సంచార జాతుల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడికి ఆహారం, వైద్యం, విద్య అందాలన్న సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా చాటారు.ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంది

- **డాక్టర్ కోట నీలిమ**

**సికింద్రాబాద్, జనవరి 27 ( సిద్దిపేట పవర్ ):**

సమాజానికి కేవీఎస్ రామశర్మ చేసిన సేవలు వెలకట్టలేనివని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. న్యూ బోయిగూడ సెయింట్ జాన్ మరియా వియాని చర్చి గ్రౌండ్‌లో నిర్వహించిన దివంగత సామాజిక సేవకులు కేవీఎస్ రామశర్మ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యువత చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, ఐక్యత, స్నేహభావం పెరుగుతాయని తెలిపారు. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని పేర్కొన్నారు. ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా భవిష్యత్ గెలుపు కోసం కృషి చేయాలని హితవు పలికారు.పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఏదైనా సాధించవచ్చని, క్రీడల్లో ముందుకు సాగాలంటే నిరంతర సాధన అవసరమని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నారని, రాష్ట్రంలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎల్లప్పుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, నారాయణ, కృష్ణ ముదిరాజ్, మహేష్ పాల్గొన్నారు.



## వివిధ రూపాల్లో కొనసాగనున్న కంటోన్మెంట్ విలీన పోరాటం

- **రిలే నిరహార దీక్షకు భారీ స్పందన**
- **దీక్ష ముగింపులో ఎమ్మెల్యే శ్రీగణేష్**

**సికింద్రాబాద్, జనవరి27 ( సిద్దిపేట పవర్ )::**

కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్‌తో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించిన రిలే నిరహార దీక్షను మంగళవారం ముగించారు. ఈ చివరి రోజు దీక్షకు తెలంగాణ ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పృధ్వీ చౌదరి, బీఎస్పీ నాయకులు రాజేందర్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రజల పోరాటానికి భారీ మద్దతు లభించిందని, ఈ ఉద్యమం భవిష్యత్తులో మరింత విస్తరించి వివిధ రూపాల్లో కొనసాగుతుందని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ ఉద్యమం తరహాలోనే ప్రజల మద్దతుతో కంటోన్మెంట్ విలీన పోరాటాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ రిలే నిరహార దీక్ష ద్వారా కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రజాస్వామ్య హక్కుల అంశం రాష్ట్ర, జాతీయ స్థాయిలో చర్చకు వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన నాయకులు, ప్రజా సంఘాలు, మేధావులు, కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్లను వేగవంతం చేయండి

- **ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో నర్సరీ, ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. పూర్తయిన ఇండ్లను త్వరలోనే ప్రారంభం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన లబ్దిదారులు నిర్మాణ పనులు ప్రారంభించక పోతే వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. నర్సరీలో మొక్కల పెంపకం వేగవంతం చేయాలని, ప్రస్తుతం విత్తనాలు విత్తె పనులను పూర్తి చేసి మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమే మొక్కలను పెంచాలని చెప్పారు. ప్రతిరోజు నర్సరీలో మొక్కలకు నీరు పట్టాలని పని వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. హాస్పిటల్, గ్రామ పంచాయతీ ఆవరణలో పిచ్చి గడ్డిని తొలగించాలని పారిశుధ్య నిర్మూలన పనులను వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛ తిగుల్ గా మార్చుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రజిత ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ శాఖ ఏఈ విశాఖ ఇన్చార్జి ఎపిఓ సుధాకర్, కార్యదర్శి నరేందర్, ఎఫ్ ఏ పార్వతి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ బిక్షపతి, నాయకులు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి రూ.5,000వేల ఆర్థిక సహాయం అందజేత

- **కెసిఆర్ సేనా టిమ్,**
- **జగదేవపూర్ సర్పంచ్ పనుగట్ల శ్రీనివాస్ గౌడ్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండల పరిధిలోనీ పలుగు గడ్డ గ్రామానికి చెందిన ఎల్మా రాజయ్య జగదేవపూర్ మండలం లో మోటార్ మెకానిక్ చేస్తూ అక్కడే నివాసం ఉండేవారు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న జగదేవపూర్ యువత సోమవారం జరిగిన ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచారు.వచ్చిన నగదు ను మంగళవారం జగదేవపూర్ మేజర్ గ్రామ సర్పంచ్ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ జగదేవపూర్ యువత బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. వారితో పాటుగా పలుగు గడ్డ గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య గ్రామ బి ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు జగదేవపూర్ గ్రామ ఉప సర్పంచ్ మచ్చ గణేష్ మాజీ ఎంపిటిసి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి గ్రామ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్ శ్రీలత రామచంద్రం బచ్చలి భాస్కర్ డప్పు సంధ్య సాయి కుమార్ మంజుల బాల్ నర్సయ్య,జగదేవ పూర్ యూత్ అధ్యక్షులు గణేష్ గౌడ్,నాయకులు వంశీ ప్రశాంత్ క్రీడాకారులు గ్రామస్తులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లకు మోక్షం..

- **సిద్దిపేట మున్సిపాలిటీ నర్సాపురం 2 వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందచేత.**
- **అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే ..**

కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేస్తామని అన్నారు. ఈ రోజు సిద్దిపేట మున్సిపాలిటీ రెండవ వార్డ్ నర్సాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు, తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామికి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మొదటి విడతలో పేరు రాని అర్హులైన ప్రతి ఒక్కరికి, రెండవ విడతలో న్యాయం చేస్తామని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీ అనేక పథకాలను తీసుకువచ్చిందని అన్నారు. 200యూనిట్ల కరెంటుతో పాటు, సన్నబియ్యం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లతోపాటు, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజారెడ్డి ఉపాధ్యక్షుడు బండారి కనకరాజు మోత్కూరి శ్రీనివాస్ మోత్కూరు కనకయ్య యాదగిరి మల్లేశం రవి బాను శంకర్ వార్డ్ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఏకలవ్య మహర్షి విగ్రహం ఏర్పాటు చేయాలి

- **కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్**

**సిద్దిపేట టౌన్, జనవరి 27:**

పట్టణంలో ఏకలవ్య మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని 26వ వార్డు కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సిద్దిపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని కులాలకు లభిస్తున్న గౌరవం మా ఏకలవ్య కులానికి కూడా దక్కాలని ఆయన పేర్కొన్నారు.ఆదివాసీ గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఏకలవ్య మహర్షి విగ్రహాన్ని పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేయాలని కోరుతూ మున్సిపల్ చైర్పర్సన్ మంజులకు కౌన్సిలర్ ప్రవీణ్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ ప్రతిపాదనపై మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సానుకూలంగా స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




## నిజాంపేట్‌లో బీజేపీ యువ గర్జన కార్యక్రమం

**సికింద్రాబాద్, జనవరి 27 (సిద్దిపేట పవర్):**

నిజాంపేటలో జరిగిన బీజేపీ యువ గర్జన కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, యువకిశోదు సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువతను పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, పద్మ ప్రసాద్, పి. వెంకటేశ్వర్ ముదిరాజ్, సుమన్ రావు, సచిన్, విజయలక్ష్మి, సుబ్బారావు, మల్లేష్ గౌడ్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకు పి. వెంకటేశ్వర్ ముదిరాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బ్యాంకింగ్‌లో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలి

- **5 డే బ్యాంకింగ్ అమలు చేస్తూ.. ప్రతి శనివారం సెలవు ఇవ్వాలి**
- **యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ సెక్రటరీ బి శ్రీనివాస్**
- **సిద్దిపేటలో విధులు బహిష్కరించి సమ్మె చేసిన బ్యాంకు ఉద్యోగులు**

సిద్దిపేట జిల్లా బ్యాంకు ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే వారంలో ప్రతి శనివారం సెలవు ఇవ్వాలని, బ్యాంకులకు వారంలో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని యూనియన్ బ్యాంకు అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ సిద్దిపేట రీజియన్ రీజినల్ సెక్రటరీ బి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలు (5 డే బ్యాంకింగ్) అమలు కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ అధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో పలు బ్యాంకుల ఉద్యోగులు విధులు బహిష్కరించి మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్, క్రాంతికుమార్, మహేష్ మాట్లాడుతూ..బ్యాంకింగ్ రంగ చరిత్రలో మొట్ట మొదటి సారిగా బ్యాంక్ ఉద్యోగ సంఘాలు సింగిల్ ఎజెండాతో 5 డే బ్యాంకింగ్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. యూనియన్లు ఉద్యమానికి దిగడం ఇదే తొలిసారి కావడం ఈ డిమాండ్ ప్రాధాన్యతను స్పష్టంగా చూపుతుందన్నారు. బ్యాంకింగ్ రంగంలో డిజిటల్ లావాదేవీలు పెరిగిన కాలంలో ఏటీఎం, యుపిఐ, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలు 24గంటలు అందుబాటులో ఉన్నాయన్నారు. కానీ బ్యాంకు ఉద్యోగులు మాత్రం ఇంకా అధిక పని ఒత్తిడితో వారానికి ఆరు రోజులు పని చేయాల్సిన పరిస్థితి కొనసాగుతుందన్నారు. కరోనా సమయంలో కూడా సేవలందించామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, పీఎస్‌యులు, ఐటీ, కార్పొరేట్ రంగాల్లో వారంలో ఐదు రోజుల పని అమల్లో ఉండగా బ్యాంకింగ్ రంగంలో మాత్రం ఇది అమలు కాకపోవడం అసమానత్వానికి నిదర్శనమన్నారు. ఐదు రోజుల పని దినాల అమలుతో ఉద్యోగుల వర్క్, లైఫ్ బ్యాలెన్స్ మెరుగుపడి ఆరోగ్యం, ఒత్తిడి లేకుండా వినియోగదారులకు సమర్థవంతమైన బ్యాంకింగ్ సేవలు అందుతాయన్నారు. తక్షణమే బ్యాంకింగ్‌లో వారంలో ఐదు రోజుల వర్క్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్‌బిఐ ఓబిసి అసోసియేషన్ మహేష్, ఆఫీసర్స్ యూనియన్ రీజినల్ సెక్రటరీ రమేష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, డిస్టిక్ కోఆపరేటివ్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లకు చెందిన సుమారు 200మంది సిబ్బంది పాల్గొన్నారు.






## ఇటిక్యాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా దుస్తువులు సఫయి కార్మిలకు సన్మానం

- **సర్పంచ్ దిన రాజ్యలింగం**
- **ఉప సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ దీన రాజలింగం గ్రామంలో ఆధ్వర్యంలో పనిచేస్తున్న మల్టీపుర్పస్ వర్కర్స్ ని సన్మానీంచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం పూరష్కరించుకొని సాపాయి కార్మికులు చేసే సేవ ని గుర్తు చేసుకుంటు సన్మానీం చారు. వాళ్ళకి సబ్బులు, సర్పు, ఆయిల్ మొదలగు వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్ పంచాయతీ సెక్రటరీ రేఖా వార్డు నెంబర్లు నాగరాజు బాబు అభిదా బేగం లావణ్య ప్రవీణ్ కుమార్ యంస్వామి డీ. లక్ష్మి అఖిల యన్. మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ పిల్లలకు ప్లేట్లు పంపిణీ చేసిన "యువజన యూత్"

- **యూత్ సభ్యులను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ జంగీర్ గౌడ్.**

**సిద్దిపేట పవర్:**

కొమురవెల్లి మండలం గురువన్నపేట్. లో 77 గణతంత్ర దినోత్సవం సందర్భంగ గ్రామంలో యువజన యూత్ అసోసియేషన్ తరపున మంగళవారం ZPHS పాఠశాలలో పిల్లలకు మధ్యాహ్న భోజనం కోసం 150 స్టీల్ ప్లేట్లను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం యువజన యూత్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అశోక్ వైనాలా, బాపు కటికల, తుక్కజీ కర్ణాకర్, మకిలీ కర్ణాకర్, సురేష్, సుమన్, వెంకటేష్, స్వామి, సిద్దులు,ఆనంద్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## దుబ్బాక సిఐగా టీ. రాజేష్

- **బాధ్యతలు స్వీకరణ..**

**దుబ్బాక, సిద్దిపేట పవర్, జనవరి 27:**

దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ గా టి. రాజేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇటీవల పని చేసిన శ్రీనివాసును బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. దుబ్బాక సిఐగా రాజేష్ బాధ్యులు స్వీకరించి మాట్లాడుతూ... శాంతి భద్రతలను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరు చట్టానికి వ్యతిరేకంగా ఉండవద్దని సూచించారు. సర్కిల్ పరిధిలోనే ఉన్న పెండింగ్ కేసులను తరగతిగతంగా పూర్తి చేస్తానన్నారు.



సన్మానం దుబ్బాకలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన శ్రీనివాస్ బదిలీపై వెళ్లడం పై ఆయనకు పోలీస్ శాఖ సిబ్బంది సన్మానం చేశారు.